

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 257 బుధవారం 16 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



## యూపీఐపై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్టంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, టెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

## కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు వేదిక కాకూడదు




- కోచింగ్ కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలను సహించబోం
- అభ్యర్థులను రాజకీయ ఆందోళనలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు
- కోచింగ్ కేంద్రాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు
- నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలి
- ముఖ్యంగా జీవో నెంబరు 9లోని నిబంధనలకు అనుగుణంగానే సంస్థల నిర్వహణ ఉండాలి

**అమరావతి**

పోటీ పరీక్షల కోచింగ్ ముసుగులో రాజకీయ ఆటలు సాగితే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రాజకీ య ప్రేరేపిత ఆందోళనలకు కోచింగ్ కేంద్రాలు అడ్డాగా మారొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టప రంగా కొరడా ఝళిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ వ్యవహారంపై సమీక్ష నిర్వహించిన సీఎం కోచింగ్ కేంద్రాల కార్యకలా పాలపై క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశా రు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుం టున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అభ్యర్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న వ్యవహారంపై అధికారులు సీఎంకు వివరించారు. పరీక్షల కోసం శిక్షణ పొందాల్సిన యువతను రాజకీయ కార్యక్రమాల్లోకి లాగడం - మిగతా3లో



## పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ. 70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



## మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ. 2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గరన్న రాహుల్




### ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై

## ఈసీ ఫోకస్

- ఈ నెల 22న వార్డుల వారీగా ఓటర్ల జాబితా
- రాష్ట్రంలో 12 నగరపాలికలు, 29 పురపాలికల్లో ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ కసరత్తు పూర్తి
- ఈ మేరకు 2 ప్రత్యేక నోటిఫికేషన్లపై ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా సంతకాలు
- పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

## శ్రీవారిసేవలో సీఎం చంద్రబాబు

- తిరుమలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు
- తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారికి సీఎం చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు
- కుటుంబసభ్యులతో కలిసి ఆయన తిరుమలకు తరలివచ్చారు
- సీఎం హోదాలో 16వ సారి ఆయన తిరుమలేశుడికి పట్టువస్త్రాలు సమర్పించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచి, అభివృద్ధిలో ముందుండేలా స్వామివారు ఆశీస్సులు అందించాలి
- శ్రీవారి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**అమరావతి**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాళ సాయంత్రం 6.21 గంటల నుంచి 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళ వాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, - మిగతా3లో



## మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత

- మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ కన్నుమూశారు
- విశాఖలో నేడు గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు
- జగన్ హయాంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.



## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

-అక్టోబర్ 13 వరకు అవకాశం.. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు సద్వినియోగం చేసుకోవాలి



వేంపల్లె సెప్టెంబరు 15 (కదిలించే వార్త):

వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల గడువును అక్టోబర్ 13 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నాగేంద్ర తెలిపారు. స్టడీ సెంటర్‌లో బీఏ, బీకాం, బీఎస్సీ, బి.లిబ్ కోర్సుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన వారు ప్రవేశాలకు అర్హులని, వయోపరిమితి లేదని తెలిపారు. బీఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బీఎస్సీలో ఎంపీసీ, బీజెడ్సీ, ఎంపీసీఎస్, బీకాంలో కంప్యూటర్స్, బి.లిబ్‌లో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రవేశాలకు గడువు అక్టోబర్ 13 వరకు పొడిగించినందున ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులతో పాటు ఉద్యోగులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాల కోసం 94919 47599, 94940 81882 నంబర్లను లేదా www.braou.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## టెంకాయలతో తొమ్మిది అడుగుల వినాయకుడు

-వేంపల్లెలో ప్రకృతి పరిరక్షణకు వినూత్న సందేశం



వేంపల్లె, సెప్టెంబరు 15 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని పాతపేటలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి 15వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణకు సందేశమిస్తూ ఏకంగా 700 టెంకాయలతో తొమ్మిది అడుగుల భారీ వినాయక ప్రతిమను తొలిసారిగా ఏర్పాటు చేశారు. అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంకాయలతో వినూత్నంగా రూపొందించిన వినాయక ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయకుడు విఘ్నాలను తొలగించే దైవమే కాకుండా ప్రకృతి పరిరక్షణ బాధ్యతను కూడా గుర్తు చేసే ఆరాధ్య దేవుడని తెలిపారు. టెంకాయలతో వినాయకుడిని రూపొందించడం ద్వారా ప్రకృతిని పూజిద్దాం పరిరక్షిద్దాం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నదే తమ ఉద్దేశమన్నారు. వినాయక ప్రతిమలను మట్టితో తయారు చేసి పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు, ప్లాస్టిక్ అలంకరణలకు దూరంగా ఉండాలని వారు సూచించారు. పర్యావరణహితంగా రూపొందించిన ఈ వినాయకుడు ప్రజలకు ప్రకృతి పరిరక్షణపై చైతన్యం కలిగించేలా నిలిచాడని పేర్కొన్నారు.

## పేదలకు నోటీసులు.. ఆక్రమణదారులకు అనుమతులా?

-బి.మఠం తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు

-వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివకుమార్, అన్వేష్ ధ్వజం



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 15 :

లింగాలదిన్నెపల్లె ఎస్టీ కాలనీవాసుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బి.మఠం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అసైన్డ్ భూముల రక్షణ కమిటీ (వ్యవసాయ కార్మిక సంఘం అనుబంధం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్, కార్యదర్శి వి.అన్వేష్ ప్రారంభించి మాట్లాడారు. పలుగురాళ్లపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 1938లో లింగాలదిన్నెపల్లెకు చెందిన 74 మంది ఎస్టీ, బీసీ పేదలకు 2011లోనే పట్టాలు, స్వాధీన పత్రాలు అందజేశారని, 14 ఏళ్లుగా వారు సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటికీ పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఆన్‌లైన్ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. భూములు ఆక్రమించేందుకు యత్నిస్తున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోకుండా, సాగు చేసుకుంటున్న పేదలకే రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. సర్వే నంబరు 1938లో పేదల అనుభవంలో ఉన్న భూములను ఆన్‌లైన్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, జోకుపల్లి, పలుగురాళ్లపల్లె లబ్ధిదారులకు భూ హద్దులు చూపాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆపమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సానా గోవిందస్వామి, ఉపాధ్యక్షుడు జి.సునీల్ కుమార్, నాయకులు ఆంజనేయులు, వెంకటకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు. తొలిరోజు దీక్షలో కత్తి రవణమ్మ, వెంకటలక్ష్మమ్మ, కొండమ్మ, అనసూయమ్మ, వెంకటలక్షుమ్మ కూర్చున్నారు.

## దేవిరెడ్డి సంజీవ రెడ్డిని పరామర్శించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15



వెన్నునొప్పితో బాధపడుతూ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి ని మంగళవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వెళ్లిన బీటెక్ రవి గారు , పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డితో కలిసి సంజీవ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు సంజీవ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని బీటెక్ రవి ఆకాంక్షించారు.

## ప్రారంభమైన శ్రీరంగనాధుని నూలుపూజోత్సవాలు

-విశేష పూజలందుకున్న రంగనాథుడు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15



మధ్యరంగంగా పేరుగాంచిన పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలతో శ్రీరంగనాధుని నూలుపూజోత్సవాలు ప్రారంభమయ్యాయి. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శ్రీ రంగనాథ స్వామి వారికి నువ్వులు పూజ పవిత్రోత్సవం 15వ తేదీ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజులు వివిధ వాహనాలపై స్వామివారు దర్శనమివ్వనుండగా మంగళవారం ఉదయం స్వామివారికి అభిషేకం, సాయంత్రం హనుమద్ వాహనంపై దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి, మాజీ అంకాలమ్మ గుడి చైర్మన్ ప్రసాద్, మాజీ ఆలయ మెంబర్ నంగి సోమేశ్వరమ్మ, రంగనాయకులు, ఆలయ సిబ్బంది కె.వి రమణ, పురుషోత్తం, విజయ్ ప్రజలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య కారణజన్ముడు.. గొప్ప ఇంజనీర్

-ఆయన క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఇంజనీర్లకు ఆదర్శం

-కాంగ్రెస్ ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య 165వ జయంతి వేడుకలు

వేంపల్లె సెప్టెంబరు 15 (కదిలించే వార్త):



భారతరత్న అవార్డు గ్రహీత, ప్రఖ్యాత ఇంజనీర్ స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కారణజన్ముడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం వేంపల్లిలో విశ్వేశ్వరయ్య 165వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేర్కొన్నారు. మైసూరు సంస్థానానికి దివాన్‌గా పనిచేస్తూ పారిశ్రామిక, విద్యా రంగాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అందుకే ఆయనను ఆధునిక మైసూరు రాజ్య పితామహుడిగా పిలుస్తారని అన్నారు. కావేరీ నదిపై కృష్ణరాజసాగర్ ఆనకట్ట నిర్మాణంలో కీలకపాత్ర పోషించి “అపర భగీరథుడు”గా విశ్వేశ్వరయ్య గుర్తింపు పొందారని తులసిరెడ్డి తెలిపారు. మైసూరు సబ్బుల కర్మాగారం, మైసూరు విశ్వవిద్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, భద్రావతి ఇనుము--ఉక్కు కర్మాగారం వంటి సంస్థల ఏర్పాటులో ఆయన విశేష సేవలు అందించారని వివరించారు. హైదరాబాద్‌లో అద్భుతమైన డ్రైనేజీ వ్యవస్థ రూపకల్పనతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల నిర్మాణంలోనూ విశ్వేశ్వరయ్య కీలక పాత్ర పోషించారని తెలిపారు. తిరుమల--తిరుపతి దేవస్థానం ఘాట్ రోడ్డు నిర్మాణంలోనూ ఆయన పాత్ర ప్రశంసనీయమన్నారు. విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిరంతర శ్రమ, అంకితభావం నేటి ఇంజనీర్లకు ఆదర్శమని తులసిరెడ్డి అన్నారు. ఆయన జన్మదినమైన సెప్టెంబరు 15ను దేశవ్యాప్తంగా ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వేమయ్య, రాజేష్, బద్రీనాథ్, రాఘవయ్య, వినయ్, సాయి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గండి ఆలయ హుండీ ఆదాయం రూ.47.37 లక్షలు

-48 రోజుల కానుకల లెక్కింపు.. అన్నప్రసాద విరాళంగా రూ.52,343

గండి సెప్టెంబరు 15 (కదిలించే వార్త):





గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.47,37,791 ఆదాయం సమకూరింది. మంగళవారం ఆలయంలో హుండీల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారు. జూలై 28 నుంచి సెప్టెంబరు 14 వరకు 48 రోజులపాటు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా ఈ ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి బి.విశ్వనాథ్ తెలిపారు. ఆలయంలోని ఏడు శాశ్వత హుండీలను ఉదయం 10 గంటలకు తెరిచి, భద్రతా ఏర్పాట్ల మధ్య లెక్కింపు చేపట్టారు. ప్రధాన హుండీల నగదుతో పాటు అన్నప్రసాద విరాళాల హుండీని కూడా లెక్కించగా రూ.52,343 లభించింది. దీంతో మొత్తం నగదు ఆదాయం రూ.47,90,134గా నమోదైంది. హుండీ కానుకల్లో 0.700 గ్రాముల మిశ్రమ బంగారం, 426.700 గ్రాముల మిశ్రమ వెండి, 11 కువైట్ నాణేలు లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియను ఒంటిమిట్ట శ్రీరామస్వామి దేవస్థానం ఈవో గ్రేడ్--2 పి.సురేష్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షించారు. ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై ఎన్.నాగరాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కల్లూరి వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు, అర్చకులు, భజంత్రీలు, ఏపీజీబీ చక్రాయపేట శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో వేంపల్లి విద్యార్థుల ప్రతిభ

-కాంస్య పతకంతో మెరిసిన తలిశెట్టి సుబ్రహ్మణ్యం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

వేంపల్లె సెప్టెంబరు 15 (కదిలించే వార్త):



రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో వేంపల్లె తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి కాంస్య పతకాన్ని సాధించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎన్. చెన్నకేశవ, జి. మహీంద్ర రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో సెప్టెంబరు 11 నుంచి 13 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొని అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని సాధించి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పతకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందిస్తూ, క్రీడలతో పాటు విద్యలోనూ రాణించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వారి ప్రతిభతో పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపజేయాలని కోరారు.

# విద్యార్థులు ఉద్యోగాలు పొందడమే కాదు.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి మంత్రి సత్యకుమార్

కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 15:






ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని అన్ని కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (NBA) గుర్తింపు 2029 డిసెంబర్ 31 వరకు పొడిగించబడిన నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ మంగళవారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చీదీూ గుర్తింపు సాధించేందుకు కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను మంత్రి అభినందించారు. కళాశాలలోని విద్యా వాతావరణం, ప్రయోగశాలలు, విద్యార్థులకు అందుతున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మంత్రి ప్రత్యేకంగా ముచ్చటించారు. విద్యార్థులు కేవలం డిప్లొమా పూర్తి చేసి ఉద్యోగం పొందడమే లక్ష్యంగా కాకుండా, నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సివిల్ సర్వీసెస్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఇప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని సిద్ధం కావాలని మంత్రి సూచించారు. ధర్మవరంలోని సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన కోచింగ్‌ను ఉచితంగా అందించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకిగా మారకుండా విద్యార్థులను ప్రోత్సహిస్తామని చెప్పారు.

-సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కృషి

విద్యార్థులకు మరింత మెరుగైన సాంకేతిక విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాలు అందించేందుకు పాలిటెక్నిక్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించి, భవిష్యత్ ఉపాధి అవకాశాలకు వారిని సిద్ధం చేయడమే లక్ష్యమన్నారు. చీదీూ గుర్తింపు ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు మాత్రమే కాకుండా ఈ ప్రాంత విద్యార్థులకు కూడా గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

-మౌలిక వసతులపై సిబ్బంది విజ్ఞప్తి

కళాశాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను అధ్యాపకులు, సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కంప్యూటర్ ల్యాబ్‌ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు నాలుగు ఏసీలు ఏర్పాటు చేయడం, కళాశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అవసరాలను వివరించారు. కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏడాదికి సుమారు ఏడు నుంచి ఎనిమిది సార్లు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. వివిధ ప్రముఖ కంపెనీలు జాబ్ మేళాలకు హాజరవుతున్నందున, ఆయా సంస్థల CSR నిధుల ద్వారా కళాశాలకు మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు సమకూర్చేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. CSR నిధుల విషయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లపై చొరవ తీసుకుని సంబంధిత కంపెనీలతో సమన్వయం చేయాలని మంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే మౌలిక వసతులు, సాంకేతిక సదుపాయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

-ఇంజనీర్స్ డే వేడుకలు

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా కళాశాలలో మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, శాఖాధిపతులు బాలస్వామి, హరిబాబు, సీనియర్ అధ్యాపకులు కళ్యాణి బాలజ్యోతి, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిలి

తొండూరు కదిలించే వార్త

సెప్టెంబర్ 15






తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.సెప్టెంబర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు విధానంపై వైద్యాధికారి డాక్టర్ గవాస్కర్ రెడ్డి ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి పేషెంట్ వివరాలను ఆరోగ్య ఐడి ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సేఫ్ డెలివరీ క్యాలెండర్‌ను పరిశీలించి, అందులో నమోదైన గర్భిణీల వివరాలు, డెలివరీ తేదీలను పరిశీలించారు. గర్భిణీలకు అందిస్తున్న సేవలను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ల్యాబొరేటరీ, ఫార్మసీ, వార్డు మరియు లేబర్ రూమ్‌లను పరిశీలించారు. ఆయా విభాగాల్లో రికార్డుల నిర్వహణ, మందుల లభ్యత, పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్య సిబ్బందికి తగిన సూచనలు మరియు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ప్రసూతి సేవలు మరియు ఇతర ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ తో పాటు ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొహిద్దిన్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఆరిపుల్ల, తొండూరు వైద్యాధికారులు డాక్టర్ గవాస్కార్ రెడ్డి, డాక్టర్ నహిద్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఎం.వి.వి. ప్రసాద్, జిల్లా ఆఫీస్ సిబ్బంది రాఘవ, నరేష్ మరియు పి హెచ్ సి సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్త ఆహార భద్రత అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరణ

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15**

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జంతు శాస్త్ర మరియు రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 29 నిర్వహించనున్న ప్రపంచవ్యాప్త ఆహార భద్రతపై ప్రపంచ ప్రజల ఆరోగ్యం, పోషకాహారం మరియు సుస్థిర అభివృద్ధికి ఆహార భద్రత అత్యంత కీలక అంశం, ఆహారంలో సూక్ష్మజీవులు, రసాయన అవశేషాలు, భారీ లోహాలు, మైకోటాక్సిన్లు, పురుగుమందుల అవశేషాలు మరియు ఇతర కలుషితాలు ఉండటం వల్ల ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు ఏర్పడవచ్చు.. ప్రపంచీకరణ, వేగంగా విస్తరిస్తున్న ఆహార సరఫరా గొలుసులు, పట్టణీకరణ, వాతావరణ మార్పులు మరియు మారుతున్న ఆహారపు అలవాట్లు ఆహార భద్రతకు కొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ పరిశోధనా వ్యాసం ప్రపంచ ఆహార భద్రతకు సంబంధించిన ప్రధాన సమస్యలు, కలుషితాల మూలాలు, ఆహార సరఫరా గొలుసులోని ప్రమాదాలు మరియు వాటి నియంత్రణ వ్యూహాలను సమీక్షిస్తుంది. వ్యవసాయం నుండి వినియోగం వరకు “Farm-to-Forkµµ విధానాన్ని అనుసరించడం ద్వారా ఆహార భద్రతను మెరుగుపరచవచ్చు.. HACCP, GMP, GHP, నాణ్యతా పరీక్షలు, ట్రేసబిలిటీ మరియు సమర్థవంతమైన ఆహార నియంత్రణ వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. అదనంగా, కృత్రిమ మేధస్సు, ×శీ సెన్సర్లు, బ్లాక్‌చెయిన్, వేగవంతమైన బయోసెన్సర్లు మరియు డిజిటల్ ట్రాకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు ఆహార కలుషితాలను ముందుగానేగుర్తించడంలోసహాయపడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సమన్వయంతో కూడిన విధానాలు, శాస్త్రీయ




పరిశోధన, వినియోగదారుల అవగాహన మరియు అంతర్జాతీయ సహకారం ద్వారా సురక్షితమైన ఆహార వ్యవస్థను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుంది. అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ను ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు కన్వీనర్ డాక్టర్ యు శ్రీనిత కో కన్వీనర్ వినోదమ్మ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకరయ్య శివరామిరెడ్డి ఓబుల్ రెడ్డి విజయలక్ష్మి ప్రవళిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానవ జంతు వృక్ష మరియు పర్యావరణ ఆరోగ్యాన్ని సమగ్రంగా పరిశీలించే ఇటువంటి అంతర శాఖల అంతర్జాతీయ సదస్సు పరిశోధన ఆవిష్కరణలు మరియు సమాజాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు ఈ సదస్సులో విద్యార్థులు పరిశోధకులు మరియు అధ్యాపకులకు ఉత్తమ వేదికగా నిలుస్తుందని ఈ సదస్సు నిర్వహించడం కళాశాలకు గౌరవకరమైన విషయమని రాష్ట్ర జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొని విజ్ఞాన మార్పిడికి తోడ్పడుతుందని కన్వీనర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ ఈ సదస్సులో పరిశోధనా పత్రాల సమర్పణ తో పాటు బయో ఇన్నోవేషన్ చాలెంజ్ ఓరల్ మరియు పోస్టల్ ప్రజెంటేషన్లు మరియు వివిధ శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తిరుపతి లో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు..

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 15 సెప్టెంబర్**

తిరుపతి నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా స్థానిక తుడా రోడ్డు వినాయక నగర్ కట్టపైన వెలసిన వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో సోమవారం చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం దాదాపు 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆలయ నిర్వాహకులు వాసు,పద్మావతి, ముని కృష్ణారెడ్డి, కసవనూరు వాసు, నాగేశ్వర్ రెడ్డి, భాస్కరాచారి, మోహన్ రెడ్డి, తిరుపాలాచారి, మురళి, తొండం నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎం దొరై కన్నయ్య,రామకృష్ణారెడ్డి సాయి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా విఘ్ననాథునికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# అగ్రవర్ణాల నుంచి ప్రాణహాని ఉంది:

**-ఎమ్మార్పీఎస్ నాయకులు**

**కడప సెప్టెంబర్ 15 కదిలించే వార్త**

తమపై దాడులకు పాల్పడుతున్న అగ్రవర్ణాల నుంచి రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. మంగళవారం కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమలాపురం మండలం ఎర్రపల్లె కొత్తపల్లి గ్రామంలో రామిగాల బాల నరసింహులు, జయరాజు లు పై దాడి చేయడం జరిగిందన్నారు. కొత్తపల్లె లో మాదిగ వర్గానికి చెందిన సుమారు 150 కుటుంబాలు గత 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నాయని తెలిపారు.ఇటీవల తమ ఇంటి స్థలాల విషయంలో కొందరితో వివాదం తలెత్తిందని, ఈ నెల 12న బాత్రూం నిర్మాణ పనులు చేపట్టగా కొందరు వ్యక్తులు అడ్డుకుని దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనలో తమ తండ్రి జయరాజుతో పాటు ఓబులేసు, రామానుజులు తదితరులు గాయపడ్డారని, వారిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆసుపత్రి వద్ద కూడా దాడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాతయ్య, వెంకటేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తే ఊరుకోం

**-కడప మేయర్ కాంగ్రెస్‌దే: సయ్యద్ గౌస్ పీర్**

**కడప సెప్టెంబర్ 15 కదిలించే వార్త**

ఏకగ్రీవాల పేరుతో ప్రజల ఓటు హక్కును దూరం చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. టీడీపీ, వైసీపీ నాయకులు ఏకగ్రీవాలపై సవాళు చేసుకుంటున్నారని, ఎన్నికలు ప్రజలు తమ ఓటు హక్కుతో ప్రతినిధులను ఎన్నుకునేందుకేనని అన్నారు. అవసరమైతే ప్రజాస్వామ్యం, ఓటు హక్కు కోసం రాజ్యాంగబద్ధంగా, న్యాయపరంగా పోరాడుతామని స్పష్టం చేశారు.కడప నగర మేయర్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గౌస్ పీర్ ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని 66 డివిజన్లలో 35 డివిజన్లను కాంగ్రెస్ గెలుచుకుంటుందని పేర్కొన్నారు. ప్రజల ఓటుతో కాంగ్రెస్ మేయర్ స్థానాన్ని సాధిస్తుందని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ




ఓటు హక్కును వినియోగించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ వారి తరఫున పోరాడుతుందని తెలిపారు. సమావేశంలో నగర కాంగ్రెస్ నాయకులు సౌదాగర్ సాదిక్, ఫజరుల్లా, యూత్ కాంగ్రెస్ నాయకులు సిద్దిక్, డివిజన్ ఇంచార్జిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను ఓపికగా విన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 15:**

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్‌ను కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రాలు సమర్పించారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా కలుసుకుని, వారి సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు, పట్టణం, గ్రామాల్లో విద్యుత్ సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, సాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందించాలని మంత్రిని కలిసి దరఖాస్తులు సమర్పించారు. పేద, మధ్యతరగతి





కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గేలా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులు కూడా మంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కింద నూతనంగా అందిస్తున్న చేనేత పింఛన్లకు సంబంధించి దరఖాస్తులు, అర్హతలు, పింఛన్ మంజూరు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మగ్గం నడుపుతూ జీవనం సాగిస్తున్న అర్హులైన చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు తదితర వివిధ సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించి కూడా పలువురు తమ సమస్యలను మంత్రికి వివరించి వినతిపత్రాలు సమర్పించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# .శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి వాటర్ ట్యాంకు వితరణ

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15**

పులివెందులలో కొలువైన పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి 2000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల మరియు సాయి చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆరవేటి నారాయణరెడ్డి వితరణంగా అందజేశారు. ఆలయంలో భక్తులకు తాగునీటి సౌకర్యార్థం సరైన వసతి లేకపోవడం గుర్తించిన ఆయన వాటర్ ట్యాంకు సంబంధించిన దిమ్మె ను కట్టించడంతోపాటు మొత్తం వాటర్ ట్యాంకు పైప్లైన్ నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని ఆలయ ఈవో వెంకటరమణ అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్ విద్యా సంస్థల అధినేత ఆరవేటి నారాయణరెడ్డి, శ్రీరంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, గుప్తా మెడికల్ అధినేత దినేష్ కుమార్ గుప్తా, శ్రీరంగనాథ ఆలయ సేవ కర్తలు చల్ల చంద్రశేఖర్, ఆలయ అర్చకులు కృష్ణరాజ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ,బేటీ బచావో--బేటీ పడావో, టీనేజ్ గర్భాల నివారణపై అవగాహన





**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15:**

వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి నుండి డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్నలత , పులివెందుల పట్టణ ఆరోగ్య కేంద్రం నగరిగుట్టను సందర్శించి, రెడ్డెమ్మ స్ట్రీట్ లో డాక్టర్ స్నేహ ప్రత్యుష ఆధ్వర్యంలో పి సి పి ఎన్ డి టి చట్టం, లింగ సమానత్వం, బేటీ బచావో--బేటీ పడావో, టీనేజ్ గర్భాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డెమో ర్. ప్రసన్నలత మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం లేదా చేయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆడపిల్లల పుట్టుకను స్వాగతించి, వారికి విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత కల్పించాలని కోరారు. టీనేజ్ గర్భధారణ తల్లి, శిశువు ఆరోగ్యానికి ప్రమాదకరమని, 18 ఏళ్లలోపు వివాహం చట్టరీత్యా నేరమని, అమ్మాయి లకు 18సంవత్సరాలు నిండిన తరువాత అబ్బాయి లకు 21సంవత్సరాలకు వివాహం చేయాలి అని తెలిపారు. ప్రతి గర్భిణీ క్రమం తప్పకుండా ప్రతినెలా 9వ తే ది న జరుగు పి. యమ్. ఎస్.యమ్. ఎ ఏ ఎన్ సి పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనలను పాటించాలని, ప్రమాద లక్షణాలు కనిపిస్తే వెంటనే 108 ,102 లేదా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను ఆశ ఏఎన్ఎం సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లింగ వివక్షను నిర్మూలించి ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్నలత పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెచ్. ఈ. ఓ. హెప్సిబా, ఎ. యన్. యమ్. సునీత, ఆశా కార్యకర్తలు, రమీజ, రామాంజులమ్మ పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15**

పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్దు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళ వారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.



# కమల్ అమృత్ వాణి-257

మాతృభాషా సదా పూజ్యా భావబంధస్య కారిణీ ।
యస్య హృదయే భాషాభక్తిః స సంస్కృతిమవాప్నుయాత్ ॥

తాత్పర్యం. మాతృభాష మన భావాలను సహజంగా పలికించే మధురమైన స్వరం.అమ్మ ఒడిలో నేర్చు కున్న తొలి మాటలతోనే మన సంస్కృతి, సంప్రదాయాలు మనలో నాటు కుంటాయి.మాతృభాషను గౌరవించడం అంటే మన మూలాలను,మన వారసత్వాన్ని గౌరవించడం.ఇతర భాషలను నేర్చుకోవడం జ్ఞానార్జన.కానీ మాతృభాషను కాపాడడం మన బాధ్యత.భాషను కాపాడినప్పుడే భావితరాలకు మన సంస్కృతిని సజీవంగా అందించగలం.-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్



ఆర్టికల్ ఇది ఒక కాలమ్ సెట్ చేసి ¾ box లో పంపండి రోజు అదే కాలమ్ యూస్ చేయండి

# వినాయక ఉత్సవాల్లో డీజే, ఆర్కెస్ట్రాలకు అనుమతి లేదు

**–అనుమతి లేకుండా నిర్వహిస్తే కఠిన చర్యలు: సీఐ నరసింహులు**





**వేంపల్లె సెప్టెంబరు 15 (కదిలించే వార్త):**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వేంపల్లె పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని వేంపల్లె సీఐ నరసింహులు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా డీజేలు, ఆర్కెస్ట్రాలు నిర్వహించరాదని ఉత్సవ నిర్వాహకులకు సూచించారు.వినాయక ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందని సీఐ తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.డీఎస్పీ అనుమతి లేకుండా డీజేలు లేదా ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఉత్సవ నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ నరసింహులు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు నిర్వాహకులు, భక్తులు సహకరించాలని కోరారు.

# ఘనంగా గణపతి హోమం అభిషేకం - అన్నదానం

**-తిరుపతి శ్రీ విఘ్నేశ్వర కల్చరల్ అసోసియేషన్ మారుతీ నగర్**

**తిరుపతి కదిలించే వార్త సెప్టెంబర్ 15**

తిరుపతిలో శ్రీ వినాయక చవితి మహోత్సవ వేడుకలలో భాగంగా ఘనంగా గణపతి హోమం కార్యక్రమాన్ని శ్రీ విఘ్నేశ్వర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక మారుతి నగర్ లో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి అభయ వినాయక దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండవ రోజున ఉదయం 10 గంటలకు గణపతి హోమం మరియు అభిషేకం అలాగే మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు వినాయక స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి శ్రీ వినాయక స్వామి వారి శోభాయాత్ర ను మారుతి నగర్ లో గల పురవీధులలో సాంస్కృతిక కార్యక్రమాలతో కోలాటాలు భజనలు ఆటపాటలతో భక్తులకు అందరికీ కనులవిందుగా ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి భక్తులందరికీ దర్శన భాగ్యం కలుగజేశారు . శ్రీశ్రీశ్రీ వరసిద్ధి అభయ వినాయక దేవస్థానము లో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా స్వామి వారిని రుద్రాక్షలతో అలంకరించారు. అలాగే వెంకటేశ్వర స్వామి వారి నమూనా గా ఆలయం పెట్టడం జరిగింది, ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని భక్తులందరూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు .



## నగరపాలక సంస్థలో ఘనంగా చవితి వేడుకలు.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 15 సెప్టెంబర్

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమకు కమిషనర్ ఎం.జయకృష్ణ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి అయినా గణనాదుడి ఆశీస్సులతో అందరి జీవితాలు చల్లగా ఉండాలని స్వామివారిని ప్రార్తించారు. అందరికీ స్వామివారి ప్రసాదాలు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకల్లో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసిమ్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన నాయకులు

**-టిడిపి 19 డివిజన్ ఇంచార్జ్ గుంటి రాణి**

కడప, సెప్టెంబర్ 15: కదిలించే వార్త



రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులరెడ్డి ఆదేశాల మేరకు 19వ డివిజన్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ కన్వీనర్ రంజత్ ఆధ్వర్యంలో శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో పర్యటించిన కూటమి నాయకులు ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను 19 డివిజన్ ఇంచార్జ్ గుంటి రాణి వివరించారు. ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## డయాబెటిస్ బాధితుల్లో పీఏడీపై అవగాహన అవసరం

**-అవగాహన లేకుంటే కాలు కోల్పోయే ప్రమాదం: డా. రోహిత్ కుమార్**

కడప సెప్టెంబర్ 15 కదిలించే వార్త




డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గించే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ)పై అవగాహన అవసరమని యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డా. రోహిత్ కుమార్ తెలిపారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలతో సమస్యను ముందుగానే గుర్తించి చికిత్స అందించవచ్చని తెలిపారు. డయాబెటిస్‌ను నియంత్రించుకోవడంతో పాటు పొగతాగడం మానేయాలని, ప్రతిరోజూ పాదాలను పరిశీలించాలని సూచించారు. అవసరమైతే మందులు, యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే కాలు కోల్పోయే ప్రమాదాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ ఏపీ మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ మధుసూదన్ పాల్గొన్నారు. డా. రోహిత్ కుమార్ ప్రతి నెల మూడో మంగళవారం కడప యశోద మెడికల్ సెంటర్, ఎర్రముక్కపల్లి సర్కిల్‌లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సెల్ నెంబర్ కు 9063486491 సంప్రదించవలెను.

## 40 వార్డులుగా పులివెందుల మున్సిపాలిటీ పరిధి

**-ఆమోదం తెలిపిన అత్యున్నత న్యాయస్థానం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్**

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 15

పులివెందుల మున్సిపాలిటీని 40 వార్డులుగా విభజిస్తూ ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చే ఆమోదించబడినది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మరియు సి అండ్ డి ఎం ఏ ఆదేశాల మేరకు తయారు చేసిన పులివెందుల మున్సిపాలిటీని 40 వార్డులుగా విభజించే ప్రతిపాదనను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ పరిధిలోని కమిషనర్& డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ ఆమోదించారు. ఈ మేరకు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం, రాయపూడి ద్వారా పులివెందుల మున్సిపాలిటీని 40 వార్డులుగా విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా, వార్డుల విభజనకు సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర గెజిట్ నెం. 526 ద్వారా తేదీ 14..09.2026 న అధికారికంగా ప్రచురించబడ్డాయనీ పత్రికాముకంగా ప్రకటించారు.

## ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో

**-మక్తల్ సివిల్ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం**

కడప /మక్తల్ సెప్టెంబర్ 15 కదిలించే వార్త



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మక్తల్ సివిల్ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సంస్థ జాతీయ చైర్మన్, హైకోర్టు న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి ఎండి. సాదిక్ అలీ ఆదేశాల మేరకు మండల చైర్మన్ ఎ. భగవాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితర సుమారు 200 మందికి పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు, అల్పాహారం, పులిహోర పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మక్తల్ టౌన్ ఏఎస్ఐ బి. సురేష్ కుమార్ హాజరయ్యారు. ఆయనను ఎండి. సాదిక్ అలీ శాలువాతో సన్మానించారు. మానవత్వంతో సేవ చేయడం, బాధితులకు అండగా నిలవడం సంస్థ ప్రధాన లక్ష్యమని సాదిక్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ టౌన్ చైర్మన్ ఎం. లక్ష్మీకాంత్, వైస్ చైర్మన్ వి. గిరిప్రసాద్, ఉట్కూరు టౌన్ చైర్మన్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు అందక ఓపెన్ విద్యార్థుల ఇబ్బందులు

**-అడ్మిషన్లు రద్దు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**- ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ కళాశాలల జిల్లా అధ్యక్షులు చెప్పలి రాజారావు**

కడప సెప్టెంబర్ 15: కదిలించే వార్త



ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గత మూడేళ్లుగా ఒరిజినల్ సర్టిఫికెట్లు సకాలంలో అందడం లేదని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ కళాశాలల జిల్లా అధ్యక్షులు చెప్పలి రాజారావు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసుల ద్వారా విద్యార్థుల చిరునామాలకు పంపుతున్న సర్టిఫికెట్లు వారు స్వగ్రామాల్లో లేకపోవడంతో తిరిగి గుంటూరుకు చేరుతున్నాయని పేర్కొన్నారు. సర్టిఫికెట్లు అందక ఓపెన్ పదో తరగతి ఉత్తీర్ణులు ఇంటర్‌లో, ఇంటర్ ఉత్తీర్ణులు డిగ్రీలో అడ్మిషన్లు పొందినప్పటికీ వాటిని సమర్పించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్టిఫికెట్లు సమర్పించకపోతే అడ్మిషన్లు రద్దయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సర్టిఫికెట్లను సంబంధిత కళాశాలలకు లేదా డీఈఓ కార్యాలయాలకు పంపించి విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని రాజారావు కోరారు. ప్రస్తుతం అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు సమర్పించేందుకు ప్రత్యేక గడువు ఇచ్చి, వారి విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ.. నారా చంద్రబాబునాయుడు గారు

తిరుమల కదిలించే వార్త 15 సెప్టెంబర్

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు సతీమణి నారా భువనేశ్వరి గారు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ గారు వారి సతీమణి నారా బ్రాహ్మణి గారు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో కలియుగ ప్రత్యక్ష దైవం అన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టు వస్త్రాలు సమర్పించారు



## కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్











అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :

అనంతపురం నగరంలోని పాతవూరు అమ్మవారి శాలలో కొలువుదీరిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతపురం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో నాయకులు, భక్తులు పాల్గొన్నారు. తదుపరి పాతవూరు అమ్మవారి శాలలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి టీజీ భరత్ తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## అర్బన్ టీడీపీ కార్యాలయానికి విచ్చేసిన ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్







**-ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి నాయకులు**

**-స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేసిన మంత్రి టీజీ భరత్**

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :





స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచే విధంగా పని చేయాలని ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి టి.జి. భరత్ విచ్చేసారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు తో కలిసి నూతన కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి తో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో టీజీ భరత్ సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై నాయకులతో చర్చించారు. ఎన్నికల్లో గెలుపే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సమన్వయంతో, అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, స్థానిక సంస్థల్లో టీడీపి జెండా ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ఒకరికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష...రూ.15 వేల జరిమానా.. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం

**-ఈమేరకు అనంతపురం పోక్సో న్యాయస్థానం తీర్పు వెలువరింపులి**

**-మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి శిక్షపడేలా కృషి చేసిన అధికారులందర్నీ అభినందించినలి జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :

ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది. ఈ మేరకు అనంతపురం పోక్సో (POCSO) ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది.

**-కేసు వివరాలివీ ..**

అనంతపురం కక్కలపల్లి పంచాయతీ పరిధిలోని ఓ కాలనీకి చెందిన 17 ఏళ్ల బాలికపై 2021లో లైంగిక దాడి జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 11/2021 పోలీసులు కేసు నమోదు చేశారు. సమగ్ర విచారణ జరిపిన న్యాయస్థానం, నిందితుడిపై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో క్రింది విధంగా తీర్పు ప్రకటించింది. ముఖ్య నిందితుడికి శిక్ష : అనంతపురం బిజెపి కొట్టాలకు చెందిన ప్రధాన నిందితుడు (A-1) జోన్న వెంకటేష్‌కు 366, 376 IPC మరియు పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకుంటే మరో 4 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని స్పష్టం చేసింది.

**-రూ. 5 లక్షల పరిహారం : బాధితురాలికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా (నష్టపరిహారం) మంజూరు చేయాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.**

పోలీసులకు ఎస్పీ అభినందనలు ఈ కేసులో పక్కా ఆధారాలు సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఐఓలు కె. ధరణి కిషోర్ (ప్రస్తుతం ఎస్పీ ఇన్‌స్పెక్టర్), ఎ. శ్రీనివాసులు (ప్రస్తుతం తిరుపతి అడిషనల్ ఎస్పీ), పర్యవేక్షణ అధికారి డీఎస్పీ ఎమ్. శివప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ డి. కిరణ్ కుమార్ (గ్రాజ 2530)లను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS అభినందించారు.




## డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం

జగ్గంపేట,సెప్టెంబర్ 15 (కదిలించే వార్త) :

జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు. ముందుగా డొక్కా సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం సుమారు 500 మందికి ఉచితంగా భోజనం అందించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుమ్మలపల్లి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తన సొంత నిధులతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలు, కూలీలు, వృద్ధులు, ప్రయాణికులు, ఆపదలో ఉన్న వారికి భోజనం అందించి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని రమేష్ తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించారు. భోజనం చేస్తున్న వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, పాఠం శెట్టి రమేష్, పులి ప్రసాద్, గోకేడ ప్రసాద్,అడబాల వీరబాబు,గుంటముక్కల పెద్ద, పబ్బిరెడ్డి మణికంఠ, డ్రిల్ మాస్టారు,కోలమూరు బుజ్జి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో రూ.107.71 కోట్ల కీలక ప్రాజెక్టులు ప్రారంభం








-ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో తాగునీరు, మురుగునీటి వ్యవస్థలో మార్పులు
-ప్రాజెక్టులను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా
-కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్సీ రమాదేవి
-ఇక అన్ని ప్రాంతాలకు తాగునీరు, మురుగునీటి సమస్యకు చెక్.. ఎమ్మెల్యే దగ్గుపాటి
-నీటి సమస్యను తీర్చడంలో దగ్గుపాటి చొరవను అభినందించిన మంత్రి టీజీ భరత్
-6నెలల్లోనే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
-ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించాలన్న పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :

అనంతపురం నగరంలో రూ.107.71కోట్లతో కీలక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. నగరంలో తాగునీరు, మురుగునీటి వ్యవస్థల ఆధునీకరణలో భాగంగా రెండు భారీ అమృత్ 2.0 పథకాల పనులను అనంతపురం జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. నగరంలోని పాతవూరులోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంక్ కాంపౌండ్ ఆవరణంలో ఈ పనుల ప్రారంభోత్సవం అట్టహాసంగా సాగింది. నగరంలో తాగునీటి సరఫరాలో ఉన్న అంతరాలను పూర్తిగా తొలగించి.. ప్రతి ఇంటికీ సమర్థవంతంగా నీటిని అందించడమే లక్ష్యంగా రూ. 37.39 కోట్లతో 'వాటర్ సప్లై ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్' ఇందులో ఉంది. నీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నగరంలో 5.47 కిలోమీటర్ల పొడవైన గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు చేరేలా 12.27 కిలోమీటర్ల పొడవునా కొత్త డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ను నిర్మించనున్నారు. నగరంలో నీటి కొరత రాకుండా ఉండేందుకు 6కొత్త ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి, మొత్తం 5200 కిలో లీటర్ల సామర్థ్యం గల అదనపు నీటి నిల్వను అందుబాటులోకి తెస్తున్నారు. నగరంలోని మారుతి నగర్, సంగమేశ్ నగర్, ఆదర్శ నగర్, గాంధీ పార్క్, మరియు జనశక్తి నగర్ వంటి ప్రముఖ ప్రాంతాలలో ఈ కొత్త ట్యాంక్ లను నిర్మించనున్నారు. మరోవైపు తాగునీటితో పాటు నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు రూ.70.32 కోట్లతో అమృత్ 2.0 సీవరేజ్ అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ స్కీమ్' పనులకు శ్రీకారం చుట్టారు. నగర మురుగునీటిని శుద్ధి చేసేందుకు అత్యాధునిక సాంకేతికతతో 25ఎం.ఎల్.డి సామర్థ్యం కలిగిన భారీ మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. మురుగునీటి తరలింపు కోసం 5.47 కిలోమీటర్ల పొడవైన సీవర్ ట్రంక్ మెయిన్ నిర్మాణంతో పాటు, ప్లాంట్ నిరంతర నిర్వహణ కోసం 250కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం ద్వారా నీటి సమస్య లేకుండా చేస్తున్నందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అసలు అనంతపురంకి ఎక్కడా తాగునీటి సమస్య ఉండదన్నారు. మురుగునీరు శుద్ధి చేసేలా 25ఎం.ఎల్.డి ప్లాంట్ ను తీసుకొచ్చారన్నారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఇలాంటివి చేయాలంటే.. అది ఒక్క ఎన్డీఏ ప్రభుత్వం మాత్రమేనన్నారు. వేరే ప్రభుత్వాలకు ఇలాంటి ఆలోచనలు ఉండవన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసి వేసిన సైకో ప్రభుత్వం వైసీపీదన్నారు. పేదల కడుపుకొట్టే ఆలోచన వారికి ఎలా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. ఎన్ని కష్టాల్లు ఉన్న తల్లికి వందనం వంటి పథకాలు వంటివి ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చినట్టు చెప్పారు. త్వరలోనే కొత్త పింఛన్లను ఇస్తున్నామని మంత్రి భరత్ చెప్పారు. కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా శ్రీ సత్యసాయి జిల్లాలో 5వ జనరేషన్ యుద్ధవిమానాల తయారీ పరిశ్రమను లక్ష కోట్లతో తీసుకొచ్చామన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి చాలా మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఇప్పటి నుంచే చదువుకున్న వారు, వ్యాపారాలు చేసుకునే ముందు చూపుతో వ్యవహరిస్తే.. మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. 20లక్షల ఉద్యోగాలు తెస్తామని.. గతంలో మాట ఇచ్చామని అది నెరవేర్చే తీరుతామన్నారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వస్తున్నాయన్నారు. ఇదంతా సీబీఎన్ బ్రాండ్ తోనే సాధ్యమవుతోందన్నారు. ఇవన్నీ గమనించి.. ఏ ఎన్నికలు జరిగినా కూటమిని గెలిపించాలన్నారు. పొరుపాటున వైసీపీ వాళ్లను గెలిపిస్తే వారు పని చేసే పరిస్థితి ఉండదన్నారు. వాళ్లకు కేవలం పదవులు, డబ్బు కావాలని పని చేసే పరిస్థితి ఉండదన్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమిని గెలిపించాలన్నారు. గతంలో కేంద్రం నుంచే వచ్చే నిధులను దారి మళ్లించారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ ఛార్జీలను పెంచకుండా తగ్గిస్తున్నామన్నారు. గుజరాత్ లో గత 25ఏళ్లుగా ఒకే పార్టీని గెలిపించడం వలనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఒక స్థిరమైన, బలమైన ప్రభుత్వం ఉంది కాబట్టే అభివృద్ధి జరుగుతోందన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీని సమర్థవంతంగా చేపడితే.. వైసీపీ సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి నాయకుడు దొరకడం మన అదృష్టమన్నారు. అనంతపురంలో అభివృద్ధి గురించి చెప్పాలంటే.. ఇక్కడ రియల్ ఎస్టేట్ లో భూముల ధరల పెరుగుదలే నిదర్శనమన్నారు. అందుకే వైసీపీ చెప్పే అబద్ధాలు నమ్మవద్దని.. కష్టపడి పని చేసే వారికి ఓట్లు వేసి గెలించాలని మంత్రి టీజీ భరత్ కోరారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తాగునీరు, మురుగునీటి సమస్యలకు తాత్కాలిక ఉపశమనాలు కాకుండా, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక మౌలిక వసతుల ద్వారా శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్టు తెలిపారు. ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి అనంతపురం నగరంలో ఏ మూలన ఉన్న ప్రాంతానికి వెళ్లినా కనిపిస్తుందన్నారు. ఏ సమస్య ఉందన్నా.. చిన్న ఫోన్ కాల్ ద్వారానే పరిష్కరిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా ఎక్కడ ప్రజలు పడిన ఇబ్బందిని గుర్తించి.. దానిని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. అమృత్ 2.0ద్వారా 107కోట్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో 1300కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నది ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ఈ రెండేళ్ల కాలంలోనే 25లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ది అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో లక్ష కోట్లతో డిఫెన్స్ ఇండస్ట్రీని తీసుకొచ్చారన్నారు. ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినా 36 రోజుల్లోనే పరిశ్రమను తీసుకొచ్చిన ఘనత టీజీ భారత్ దేనన్నారు. రాయలసీమ జిల్లాలకు 4లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకుని రావడంలో మంత్రి టీజీ భరత్ ది కీలక పాత్ర ఉందన్నారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి ఈ ప్రాంతానికి ఒక్క టీఎంసీ నీరు అదనంగా తెచ్చావా అని నిలదీశారు. హంద్రీనీవా కాలువ వెడల్పుతో పాటు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చారన్నారు. 16వేలకు పైగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తే.. దానిపై జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారన్నారు. వాటిలో ఎక్కడ తప్పులు జరిగాయో నిరూపించమంటే ముందుకు రారన్నారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ -1గా నిలిపేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి చేస్తున్నారన్నారు. నగరంలో ఏ కాలనీలో చూసినా నూతన రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారన్నారు. అనంతపురం నగరంలో 80వేల ఇళ్లు ఉన్నాయని.. 40వేల ఇళ్లకు ఇంటింటికీ నీరు అందిస్తున్నామన్నారు. మిగిలిన 40వేల ఇళ్లకు కూడా నీరు అందించేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఈ పథకం ద్వారా పాతూరులోని దక్షిణ భాగాన్ని 5కిలోమీటర్ల మేర నీటిని పంప్ చేసి ప్రతి ఇంటికి నీరు ఇస్తున్నామన్నారు. మురుగునీటిని రీ సైక్లింగ్ చేసి వినియోగించే విధంగా మరో ప్రాజెక్టు చేపట్టామన్నారు. ఒక్కసారిగా 107కోట్లతో ప్రాజెక్టులు ప్రారంభించారంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లా పై ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. నీటి సమస్య అంటే మొదట ఇబ్బంది పడేది మహిళలను.. వారికి కష్టం లేకుండా చేసే విధంగా అమృత్ 2.0పథకం ద్వారా ఈ ప్రాజెక్టులు చేపట్టామన్నారు. వీటిని 6నెలల్లోనే పూర్తి చేసే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉంటుందని.. వారికి మేలు చేసే విధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసినట్టు చెప్పారు. ఈ ప్రభుత్వం చేసిన మేలు గుర్తించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల్లో అంతకు మించిన మెజార్టీతో అన్ని డివిజన్లలో కార్పొరేటర్లను, మేయర్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే మన రాష్ట్రం గురించి, మన భవిష్యత్ తరాల గురించి ఆలోచించేది కూటమి ప్రభుత్వం అన్నారు. ప్రస్తుతం జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింతగా కొనసాగాలంటే.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని మున్సిపాల్టీలు, గ్రామాల్లో కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులు పొందాలి-ఏవో సుధా మాధురి

-రాజుపాలెంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో రైతులకు అవగాహన




కిర్లంపూడి,సెప్టెంబర్ 15 (కదిలించే వార్త):

కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి నాగం సుధామాధురి రైతులకు పంటల సాగు హక్కు పత్రం (సీసీఆర్‌సీ)పై అవగాహన కల్పించారు.కౌలుకు భూమి తీసుకుని సాగు చేస్తున్న రైతులందరూ గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ద్వారా సీసీఆర్‌సీ కార్డులు పొందాలని సూచించారు.సీసీఆర్‌సీ కార్డు 11 నెలల కాలపరిమితి కలిగి ఉంటుందని తెలిపారు.ఈ కార్డు ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ-పంట నమోదు,ఎరువుల పంపిణీ,పంటల బీమా,పంట నష్టపరిహారం,ధాన్యం కొనుగోలు వంటి సేవలను నేరుగా కౌలు రైతు పేరుతో పొందే అవకాశం ఉంటుందని వివరించారు.అనంతరం వరి పంటను పరిశీలించారు.ఎల్‌నినో ప్రభావంతో ఆకునల్లి పురుగు ఉధృతి కనిపిస్తోందని,నివారణకు ప్రొఫెనోఫాస్ 400 మిల్లీలీటర్లను ఎకరాకు పిచికారీ చేయాలని వ్యవసాయ అధికారిణి సుధామాధురి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ సీతారామమూర్తి,వీఏఏ సింహాద్రి,దొరబాబు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. కిర్లంపూడి మండలం పేరును మరింత స్పష్టంగా చూపించండి వార్తను మరింత కుదించి పత్రికా శైలిలో మార్చండి పురుగు నివారణ సూచనను ప్రత్యేకంగా హైలైట్ చేయండి

## గండేపల్లిలో 16 ఎంపీటీసీ స్థానాలకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

-అభ్యంతరాలు, సూచనలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం

గండేపల్లి సెప్టెంబర్ 15 (కదిలించే వార్త) :



మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల రెండవ సాధారణ ఎన్నికలకు గండేపల్లి మండలంలో ఎన్నికల ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండల పరిషత్ పరిధిలోని 16 ప్రాదేశిక నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం ప్రచురించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, విజయవాడ వారి నోటిఫికేషన్ నంబరు 515/ఎస్ఈసీ-బి1/2026, తేదీ 07-09-2026 ప్రకారం ఈ జాబితాలను ప్రజల పరిశీలనార్థం గండేపల్లి మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 16వ తేదీలోగా గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని అధికారులు సూచించారు. గడువు అనంతరం అందిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉండదని తెలిపారు.

## పాలెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

-వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్




కిర్లంపూడి సెప్టెంబర్ 15 (కదిలించే వార్త)! :

జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి మండలం పాలెం గ్రామంలో జనసేన నాయకుడు ,మెగాయూత్ ఫోర్స్ జగ్గంపేట ఇంచార్జ్ పత్తి సురేష్ (పాలెం బాబి) ఆధ్వర్యంలో కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్ వారి సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.పాలెం వినాయకుని గుడి వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పరిశీలించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.శిబిరంలో జీపీ, షుగర్, ఈసీజీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, జీరం, తలనొప్పి, సరళ సమస్యలు, స్త్రీలకు సంబంధించిన సమస్యలు, కిడ్నీ స్క్రీనింగ్, జనరల్ సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. అలాగే అవసరమైన వారికి స్పెషలిస్ట్ డాక్టర్ల పరీక్షలు కూడా నిర్వహించారు. పాలెం పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మెగా యూత్ ఫోర్స్ సభ్యులు,కార్యకర్తలు, మెడికవర్ హాస్పిటల్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ల నాని మృతికి 'అనంత' సంతాపం

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :



మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని (ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్) మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఆళ్ల నాని డిప్యూటీ సీఎంగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా సమర్థవంతంగా పని చేశారన్నారు. మరీ ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆరోగ్యశాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించారని, అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని కరోనా సమయంలో అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారని గుర్తు చేసుకున్నారు. గుండెపోటుతో ఆయన హఠాన్మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :



అనంతపురం జిల్లా బీకేఎస్ మండలంలోని బీకేఎస్ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (SRIT) రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ అనంతపూర్ సెంట్రల్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ సహకారంతో పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 7, 8, 9, 10వ తరగతులకు చెందిన 200 మందికి పైగా బాలికలు పాల్గొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మరుగుదొడ్లను సక్రమంగా ఉపయోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ సభ్యులు రత్న శాంతా రాజ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బి. శ్రీహరిని, వీదీదీ ముఖ్య అతిథిగా మరియు వక్తగా పాల్గొని "శుభ్రమైన చేతులు - ఆరోగ్యకరమైన జీవితం" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని ఆమె వివరించారు. ఈ కార్యక్రమాన్ని ా=ు రోటరాక్ట్ క్లబ్ అధ్యక్షురాలు ≡తీ. మనస మరియు కార్యదర్శి ≡తీ. ఇర్ఫాన్ ఆధ్వర్యంలో రోటరాక్ట్ సభ్యులు, వాలంటీర్లు విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, రోటరీ క్లబ్ ఆఫ్ అనంతపూర్ సెంట్రల్, ఇన్నర్ వీల్ క్లబ్, రోటరాక్ట్ సభ్యులు మరియు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. "చిరస్థాయిగా ప్రభావం సృష్టిద్దాం -- చేతులు శుభ్రంగా కడుక్కుందాం, మరుగుదొడ్లు ఉపయోగిద్దాం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, ఆరోగ్యంగా ఉందాం" అనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా అందించారు.

## జిల్లా వ్యాప్తంగా ... వినాయక విగ్రహాల నిమజ్జనానికి పటిష్ట పోలీసు బందోబస్తు

-మొత్తం 4,309 విగ్రహాల నిమజ్జనం -- బుధవారం రోజే తరలనున్న 3,055 విగ్రహాలులి
-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన ప్రదేశాలు, రూట్ల వద్ద ప్రత్యేక భద్రతలి
-రద్దీ ప్రాంతాల్లో అదనపు బలగాలు, కీలక మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు
-చెరువులు, కాలువల వద్ద ప్రమాదాల నివారణకు బారికేడింగ్, విద్యుత్ దీపాలు ఏర్పాటులి
-డీజేలు, అధిక శబ్దాలు, తాగి వాహనాలు నడపడంపై కఠిన నిషేధం
-చిన్నారులు, వృద్ధుల పట్ల ఉత్సవ కమిటీలు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచనలి
-పోలీసు శాఖకు సహకరించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని ఎస్పీ పిలుపులి

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :

వినాయక చవితి ఉత్సవాల అనంతరం నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, IPS తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 4,309 కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి పోలీసులు ముందస్తు ప్రణాళిక రూపొందించారు. నిమజ్జన ప్రదేశాలు, ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, చెరువులు, కాలువలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం రోజు మాత్రమే 3055 విగ్రహాలు నిమజ్జనానికి తరలించనుండటంతో ఆయా ప్రాంతాలలో పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడంతో పాటు, రద్దీ ప్రాంతాల్లో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించనున్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ప్రమాదాలు జరగకుండా బారికేడింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లను సంబంధిత శాఖల సమన్వయంతో చేపట్టారు. విగ్రహాల ఊరేగింపుల సందర్భంగా నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ప్రమాదకరంగా వాహనాలు నడపడం, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమన్నారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో చిన్నారులు, వృద్ధులు, మహిళలు జాగ్రత్తగా ఉండాలని, చెరువులు, కాలువలు, నీటి వనరుల్లోకి ప్రమాదకరంగా వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీలు పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, IPS కోరారు.




## ఇంజనీర్స్ డే వేడుక ప్రముఖ ఇంజనీర్ సత్తి సదాశివరెడ్డికి కొత్త కొండబాబు ఘన సన్మానం

జగ్గంపేట,సెప్టెంబర్ 15 (కదిలించే వార్త)

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జగ్గంపేటలో ప్రముఖ ఇంజనీర్ సత్తి సదాశివరెడ్డిని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు ఘనంగా సత్కరించి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తకొండ బాబు మాట్లాడుతూ ఇంజనీర్లే దేశానికి వెన్నెముక అని అన్నారు.ఒక కలను కాగితంపై డిజైన్ గా మార్చి, దానిని క్షేత్రంలో అద్భుతమైన కట్టడంగా నిలబెట్టే నైపుణ్యం ఇంజనీర్ల సొంతమని కొనియాడారు.రోడ్లు, భవనాలు, డ్యాములు, బ్రిడ్జిలు, టెక్నాలజీ ఇలా దేశ అభివృద్ధిలో ప్రతి అడుగులో ఇంజనీర్ల పాత్ర మరువలేనిదని, వారి ఆలోచన, ఆవిష్కరణ, అంకితభావంతోనే సమాజం ముందుకు వెళుతోందని అన్నారు.సత్తి సదాశివరెడ్డి తన ఇంజనీరింగ్ నైపుణ్యంతో ఎన్నో నిర్మాణాలకు తన ముద్ర వేశారని, అలాగే గణపతి నవరాత్రులు పురస్కరించుకుని వినాయక మండపాలకు విగ్రహాలు అందించడం, అన్నదానాలు నిర్వహించడం, పేదలకు దానాలు చేయటం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో యువ ఇంజనీర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇంజనీర్లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.



## నగరపాలక సంస్థలో ఘనంగా 'ఇంజనీర్స్ డే' వేడుకలు: భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులు



**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**

భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి (ఇంజనీర్స్ డే) వేడుకలను అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంత రావు మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజనీరింగ్ రంగంలో దేశానికి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇంజనీర్లందరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని, అంకితభావంతో పనిచేస్తూ నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పలువురు ఇంజనీరింగ్ అధికారులు శ్రీ విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అంజయ్య, ఎస్.ఈ రాజశేఖర్, ఈ.ఈ షాకీర్ హుస్సేన్, డీ.ఈ.ఈలు దాక్షాయణి, సత్యనారాయణ, ఇంచార్జ్ ఏ.ఈ లు ముఖేష్, భగీరథ రెడ్డి, చక్రవర్తి, నవీన్, దినేష్ మరియు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతుల సమస్యలపై శింగనమల నియోజకవర్గంలో సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన

**-శింగనమలలోని అన్ని మండలాలను తక్షణమే కరువు మండలలుగా ప్రకటించాలి**





**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**

అనంతపురం: ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు మంగళవారం క్షేత్రస్థాయిలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల తదితర మండలాల్లో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పంటల సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు పూర్తిగా నష్టపోయి, మరోవైపు అప్పుల భారం పెరుగుతుండటంతో రైతు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు ఏదైతే పంటలు వేశారు అందులో వేరుశనగ, కంది, ఆముదం, చీని , అరటి ఇలా అనేక పంటలు వర్షాభావం పై ఆధారపడి వేయడంతో ఒకపక్క వర్షం లేక మరోపక్క బోర్లలో నీళ్ల లేక చేతికొచ్చిన పంటలు ఎండిపోవడం జరుగుతుంది కాబట్టి జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అందులో బాంగనే ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరహారాన్ని ప్రభుత్వం అందించాలని కోరడం జరుగుతుంది. రాయలసీమలో మరోసారి కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాభావంతో పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం గుర్తించి, తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచితంగా విత్తనాలు, పశువులకు మేత, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు బ్యాంకు మరియు ప్రైవేట్ అప్పుల వసూళ్లను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. రైతుల వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర నష్ట అంచనాలు రూపొందించాలని, కరువు ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(యమ్ యల్ ) లిబరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యమ్ యల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటి సభ్యులు పరుశురాముడు, సుజాతమ్మ, యమన్న, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో మహా గణపతితో ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు



**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**

## అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆత్మీయ విందు

**- జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో కీలకం**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**



– అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జిల్లా ప్రజాప్రతినిధులకు మంగళవారం ఆత్మీయ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో ఆత్మీయంగా చర్చించారు. – ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ.అస్మిత్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, స్థానిక సంస్థల ఎన్నికల అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ యేసు ప్రతాప్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమం ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. – స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై కూడా కార్యక్రమంలో చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. – జిల్లా ప్రజాప్రతినిధుల మధ్య ఆత్మీయత, పరస్పర సహకారం, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

## ధర్మవరం పట్టణంలోని పలు గణేష్ మండపాలను సందర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్







**-సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలి.. రైతులు సంతోషంగా ఉండాలి**

**-మోదీ నాయకత్వంలో దేశం.. చంద్రబాబు, పవన్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతిపథంలో నడవాలి..**

**-విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రం, ధర్మవరం సుభిక్షంగా ఉండాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15:--**

వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ, ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల సంక్షేమంతో పాటు ముఖ్యంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రకృతి అనుకూలించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలని, తాగునీటికి, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం మరియు ఆత్మనిర్భరత దిశగా వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. దేశం మరింత శక్తివంతంగా, సుసంపన్నంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పట్టణంలోని నాలుగో వార్డులో టీచర్ నారాయణ స్వామి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని, దిమ్మిల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని, బిజెపి నాయకులు ఎర్రజోడు లోకేష్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని, 8వ వార్డులో జూటూరు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని, తేరు బజార్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని, మార్కెట్ స్ట్రీట్‌లో కేసీ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు.

# ప్రజా సమస్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతులు







**-ప్రజల సమస్యలు ఓపికగా విన్న మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-రెవెన్యూ నుంచి విద్యుత్, నీటి సమస్యల వరకు.. మంత్రిని కలిసిన నియోజకవర్గ ప్రజలు**

**-పింఛన్లు, సీఎంఆర్ఎఫ్, చేనేత సమస్యలపై మంత్రికి ప్రజల వినతులు**

**-ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత.. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రతి వినతిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటాం.. -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి సత్యకుమార్**

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15:--**

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ని కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రాలు సమర్పించారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను మంత్రి సత్యకుమార్ యాదవ్, స్వయంగా కలుసుకుని వారి సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు, పట్టణం మరియు గ్రామాల్లో విద్యుత్ సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, సాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందించాలని మంత్రిని కలిసి దరఖాస్తులు సమర్పించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గేలా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులు కూడా మంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కింద నూతనంగా అందిస్తున్న చేనేత పింఛన్లకు సంబంధించి దరఖాస్తులు, అర్హతలు, పింఛన్ మంజూరు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మగ్గం నడుపుతూ జీవనం సాగిస్తున్న అర్హులైన చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు తదితర వివిధ సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించి కూడా పలువురు తమ సమస్యలను మంత్రికి వివరించి వినతిపత్రాలు సమర్పించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## కన్నెపల్లి బ్రిడ్జిని పరిశీలించిన పంచాయతీ రాజ్ ఈఎన్ సీ బాలాజీ నాయక్





**-ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకుడు ధర్మతేజ, టీడీపీ సీనియర్ నాయకులు**

**-గ్రామీణ రోడ్లు నిర్మించాలని ఈఎన్ సీకి వినతిపత్రాలు అందించిన టీడీపీ నాయకులు**

**కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండలం కన్నెపల్లి నుంచి రాయదుర్గం నియోజకవర్గాన్ని కలిపే హగరి నదిపై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో 30 కోట్ల వ్యయంతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన పంచాయతి రాజ్ ఈఎన్ సీ బాలాజీ నాయక్ పనులు అనుకున్న సమయం కంటే ముందే పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్షాలు కూడా లేకపోవడంతో పనులు వేగంగా పూర్తి చేయాలనికాంట్రాక్టర్ కు సూచించారు..నేడు కన్నెపల్లి బ్రిడ్జి పనులను పరిశీలించేందుకు విచ్చేసిన పంచాయతి రాజ్ ఈఎన్ సీ బాలాజీ నాయక్ ను టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ, టీడీపీ సీనియర్ నాయకులు ఘనస్వాగతం పలికారు..అనంతరం కళ్యాణదుర్గం, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కుందుర్పి, కంబదూరు మండల నాయకులు గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పుడు మంజూరు చేసి వాటిని నిర్మించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈఎన్ సీకి వినతిపత్రాలు అందించారు..తప్పకుండా సాధ్యమైనంత త్వరగా మంజూరు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# మండపాల వద్ద భద్రతే ముఖ్యం..





**-జిల్లావ్యాప్తంగా వినాయక మండపాలను సందర్శించిన పోలీసు అధికారులు..**

**మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 15:**

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ఆదేశాల మేరకు, వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కచ్చితంగా విద్యుత్ భద్రత పాటించాలని, ఎల్లప్పుడూ వాలంటీర్లు కాపలా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి భద్రతకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఎన్బీఏ గుర్తింపు సాధించిన ధర్మవరం పాలిటెక్నిక్‌ను సందర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.











**-ఎన్బీఏ గుర్తింపుపై హర్షం.. ధర్మవరం పాలిటెక్నిక్‌ను సందర్శించి విద్యార్థులను అభినందించిన మంత్రి**
**-ఆధునిక సాంకేతిక విద్యతో ధర్మవరం విద్యార్థులు దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి...**
**-విద్యార్థులు ఉద్యోగాలు పొందడమే కాదు.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి...**
**-ప్రతిభకు అవకాశాలు కల్పిస్తాం.. లక్ష్యాన్ని సాధించే వరకు విద్యార్థులకు అండగా ఉంటాం...**
**-విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట.. పాలిటెక్నిక్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం**
**-చీదీూ గుర్తింపు ఒక మైలురాయి.. ధర్మవరం పాలిటెక్నిక్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం...**
**-మంత్రి సత్యకుమార్ యాదవ్....**

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15:--**

ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని అన్ని కోర్సులకు ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (చీదీూ) గుర్తింపు 2029 డిసెంబర్ 31 వరకు పొడిగించబడిన సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ మంగళవారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చీదీూ గుర్తింపు సాధించడంలో కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను మంత్రి అభినందించారు. కళాశాలలోని విద్యా వాతావరణం, విద్యార్థులకు అందుతున్న సాంకేతిక శిక్షణ, ప్రయోగశాలలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. విద్యార్థులు కేవలం డిప్లొమా, డిగ్రీలు సాధించడం లేదా ఒక ఉద్యోగం పొందడం మాత్రమే లక్ష్యంగా పెట్టుకోకుండా, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించడంతో పాటు, తమ తల్లిదండ్రులను గర్వపడేలా చూసుకోవాలని, సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా గౌరవప్రదమైన స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ దేశపు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి. మీరు సంపాదించే జ్ఞానం, నైపుణ్యాలు మీ జీవితానికే కాకుండా మరొకరికి ఉపాధి కల్పించే స్థాయికి తీసుకెళ్లాలి అని మంత్రి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని, దేశ ప్రగతిలో ధర్మవరం విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సివిల్ సర్వీసెస్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఇప్పటి నుంచే నిర్దేశించుకోవాలని మంత్రి సూచించారు. ధర్మవరంలోని సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన కోచింగ్‌ను ఉచితంగా అందించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకుండా ప్రతిభ ఉన్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కళాశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన సాంకేతిక విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాలు అందించేందుకు జవత్‌తీవ శీట జుఇఎవశ్రీశ్రీవఅఎవ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక విద్యా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్ ఉపాధి అవకాశాలకు వారిని సిద్ధం చేయడమే లక్ష్యమన్నారు. ఎన్బీఏ చీదీూ గుర్తింపు రావడం కళాశాలకు మాత్రమే కాకుండా ధర్మవరం ప్రాంత విద్యార్థులకు కూడా గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కళాశాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్‌ను మరింత అభివృద్ధి చేయడం, కంప్యూటర్ ల్యాబ్‌లో నాలుగు ఏసీలు ఏర్పాటు చేయడం, కళాశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అవసరాలను వివరించారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం, సాంకేతిక సదుపాయాలు కల్పించేందుకు వీటిపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంవత్సరానికి సుమారు ఏడు నుంచి ఎనిమిది సార్లు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సిబ్బంది మంత్రికి వివరించారు. ఈ జాబ్ మేళాలకు వివిధ ప్రముఖ కంపెనీలు హాజరవుతున్న నేపథ్యంలో, ఆయా సంస్థల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) నిధుల ద్వారా కళాశాలకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు సమకూర్చేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి కొన్ని ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, మంత్రి చొరవ తీసుకుని సంబంధిత కంపెనీలతో సమన్వయం చేసి జూ= నిధులు కళాశాలకు అందేలా సహకరించాలని కోరారు. కళాశాల సిబ్బంది విజ్ఞప్తిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే మౌలిక వసతులు, సాంకేతిక సదుపాయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జాబ్ మేళాల ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, వాటి ద్వారా కంపెనీలతో కళాశాలకు ఏర్పడుతున్న అనుసంధానాన్ని ఉపయోగించుకుని జూ= సహకారాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు లభించిన చీదీూ గుర్తింపు విద్యా నాణ్యతకు లభించిన ప్రతిష్టాత్మక గుర్తింపుగా అభివర్ణించిన మంత్రి, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, ఆత్మవిశ్వాసం కలిగిన యువతే అభివృద్ధి చెందిన భారతదేశానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా కళాశాలలో మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి ఇంజనీర్స్ డే వేడుకలు జరుపుకొని ఆయన్ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, శాకాధిపతులు బాలస్వామి, హరిబాబు, సీనియర్ అధ్యాపకులు కళ్యాణి బాలజ్యోతి, తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ సెల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్









**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సెల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

# ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు సిద్ధం -- 80% రాయితీపై ఉలవ విత్తనాల పంపిణీ

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 15:**

శ్రీ సత్యసాయి జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 1,97,518 హెక్టార్లు కాగా, ప్రస్తుతం 1,16,099 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో ప్రధానంగా వేరుశనగ 46,470 హెక్టార్లు, కంది 35,949 హెక్టార్లు, మొక్కజొన్న 15,296 హెక్టార్లు, ఆముదం 6,633 హెక్టార్లు, వరి 5,981 హెక్టార్లలో సాగులో ఉన్నాయి. జిల్లాలో ఇంకా 81,419 హెక్టార్ల విస్తీర్ణం సాగు కావాల్సి ఉంది. ఈ భూములను ఖాళీగా ఉంచకుండా సాగులోకి తీసుకురావడానికి వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం -- 80% రాయితీ: పొలాలు ఖాళీగా ఉంచకుండా ఉలవ, పెసర, అలసంద, జొన్న పంటలను సాగు చేయాలని సూచించడమైనది. ల్లాలోని అన్ని మండలాల్లో ఉలవ విత్తనాలు 80% రాయితీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ-పంట నమోదు తప్పనిసరి: జిల్లాలో ఇప్పటివరకు పంటలు సాగు చేసిన రైతుల వివరాలు 95% 'ఈ-పంట' (వ-జతీశీజూ) లో నమోదయ్యాయి. మిగిలిన రైతులు కూడా వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ-పంటలో నమోదు చేసుకుంటేనే ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వ బీమా వర్తిస్తుంది. రైతులు ఏ పంటకైతే బీమా చెల్లించారో/నమోదు చేసుకున్నారో, అదే పంట ఖచ్చితంగా పొలంలో సాగులో ఉండేలా చూసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

# కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్తకు జీవిత ఖైదు!

**-సంచలన తీర్పునిచ్చిన చిత్తూరు మహిళా ప్రత్యేక కోర్టు..**
**-పక్కా ఆధారాలు సేకరించి ముద్దాయికి శిక్షపడేలా కృషి చేసిన పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్..**

**మదనపల్లె, క్రైమ్ కదిలించే వార్త, సెప్టెంబర్ 15:**



కట్టుకున్న భార్యను పట్టపగలు నడిరోడ్డుపై కొడవలితో కిరాతకంగా నరికి చంపిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. ఈ మేరకు చిత్తూరులోని 6వ అదనపు జిల్లా కోర్టు (మహిళలపై నేరాల ప్రత్యేక న్యాయస్థానం) గౌరవ న్యాయమూర్తి శ్రీమతి టి. హరిత ఈరోజు తీర్పు వెలువరించారు.

**-నిందితుడి వివరాలు: మదనపల్లె టౌన్, చిలకవారిపల్లెకు చెందిన వడవట్ల రఘు (60).**

ఘటన: గత ఏడాది (31-08-2023) మదనపల్లె టౌన్ జువీ రోడ్డులోని బాపూజీ పార్క్ వద్ద, రఘు తన భార్య వడవట్ల లక్ష్మీదేవమ్మను కొడవలితో అతి దారుణంగా నరికి చంపాడు.
కేసు నమోదు: ఈ దారుణ ఘటనపై అప్పటి మదనపల్లె 2-టౌన్ ఎస్ఐ శ్రీ జి. హేమాద్రి గారు కేసు (క్రైమ్ నెం. 147/2023) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కోర్టు సంచలన తీర్పు: పోలీసులు సమర్పించిన బలమైన సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు.. నిందితుడు రఘు భార్యను హత్య చేసినట్లు (సెక్షన్ 302 IPC), మరియు గృహహింసకు పాల్పడినట్లు (సెక్షన్ 498-ూ IPC) నిర్ధారించింది.ేరం రుజువు కావడంతో సెక్షన్ 302 IPC కింద నిందితుడికి జీవితకాల కఠిన కారాగార శిక్ష (యావజ్జీవ శిక్ష) విధించడంతో పాటు రూ. 500/- జరిమానా విధించింది. ఒకవేళ జరిమానా చెల్లించకపోతే, అదనంగా మరో రెండు వారాలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో స్పష్టం చేసింది.

**-జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రశంసలు:**

ఈ కేసులో పక్కా ఆధారాలు సేకరించి ముద్దాయికి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన మదనపల్లె డీఎస్పీ శ్రీ బుచ్చిరాజు, 2-టౌన్ సీఐ శ్రీ ఎస్. మహమ్మద్ రఫీ, ప్రస్తుత ఎస్ఐ శ్రీ నాగేశ్వరరావు, ఏపీపీ శ్రీ ఎం. బాలాజీ, కోర్టు పీసీ ఏ. మునిరాజ్ (4664), మరియు లైజన్ ఆఫీసర్ టి. వెంకటరమణ (3265) లను జిల్లా ఎస్పీ అభినందించారు.దమహిళలపై అఘాయిత్యాలకు, దాడులకు పాల్పడే వారిని చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదు. సొంత భార్యను దారుణంగా హత్య చేసిన వ్యక్తికి యావజ్జీవ శిక్ష పడటం న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతుంది. సమాజంలో నేరస్థులకు ఈ తీర్పు ఒక బలమైన హెచ్చరిక అని ఎస్పీ పేర్కొన్నారు.

# కౌలు డబ్బులడిగిన వృద్ధుడిపై దాడి: నిందితుడికి ఏడాది జైలు శిక్ష, జరిమానా..

**-పటిష్టమైన సాక్ష్యాధారాలతో కోర్టులో నేరాన్ని రుజువు చేసిన పోలీసులు..**

**మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 15 :**



కౌలుకు తీసుకున్న భూమికి డబ్బులు అడిగిన పాపానికి 75 ఏళ్ల వృద్ధుడిపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. సంబేపల్లి మండలం, శెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కడియలవాండ్లపల్లికి చెందిన మద్దివట్ల నారాయణ (75) తన వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన కడియాల పాపయ్య (52) కు కౌలుకు ఇచ్చాడు. కౌలు గడువు ముగిసినప్పటికీ పాపయ్య డబ్బులు చెల్లించకుండా ఎగవేస్తూ వచ్చాడు. ఈ క్రమంలో తన కౌలు డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు ఆగ్రహించిన పాపయ్య, వృద్ధుడైన నారాయణపై భౌతికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు అప్పటి సంబేపల్లి ఎస్ఐ ఎం. హాసం 2018లో కేసు నమోదు చేశారు (రాయచోటి సబ్ డివిజన్, సంబేపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్: 295/2018, IPC సెక్షన్లు 324, 325). పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, సరైన ఆధారాలను సేకరించి కోర్టులో త్వరితగతిన ఛార్జ్ షీట్ (జజ నెంబర్ 508/2019) దాఖలు చేశారు. ఈ కేసుపై రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీ టి. సుయోధన ఎదుట జరిగిన విచారణలో నిందితుడు పాపయ్యపై నేరం రుజువు కావడంతో, నేడు అతనికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ?5,000/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తుది తీర్పు వెలువరించారు. ఈ తీర్పుపై అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు. వృద్ధులు, బలహీన వర్గాలపై దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టం ముందు శిక్షార్హులేనని ఈ తీర్పు స్పష్టం చేస్తోందన్నారు. ఈ కేసును మొదటి నుంచి సమర్థవంతంగా పర్యవేక్షించి నిందితుడికి శిక్ష పడేలా చేసిన రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, రాయచోటి రూరల్ సీఐ ఎస్.కె. రోషన్, సంబేపల్లి ఎస్ఐ జి. రవికుమార్ లను ఎస్పీ అభినందించారు. అలాగే, న్యాయస్థానంలో వాదనలు బలంగా వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.లక్ష్మి సాయి రామకృష్ణను, ఎలాంటి జాప్యం లేకుండా సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుల్ జి. శివశంకర్ మరియు లైజన్ ఆఫీసర్ వి. మస్తాన్ వలి ల పనితీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

# తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి: మంత్రి సవితమ్మ

**-ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**
**-నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు ఉండకూడదు**
**-నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి మంత్రి సవిత**




**పెనుకొండ, కదిలించే వార్త,సెప్టెంబర్ 15:**



లి పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి , సవితమ్మ గారు నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీఓలతో ఇతర అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలు, కాలనీలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు.తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో బోర్లు, నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ నీటి వనరులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పనిచేయని బోర్లను వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి మండలంలో తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు.ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి కొరత ఏర్పడకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు.సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు...

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710